## మహారాష్ట్ర నుంచే ఆ విధానానికి చెక్ పడాలి



2లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 324 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- సోమవారం 18 నవంబర్ 2024

## కోటిమంది మహిళలను కోటీశ్వరులును చేయడమే సీఎం లక్ష్యం: మంత్రులు సురేఖ, సీతక్క



2లో

# 'కాళేశ్వరం' లేకున్నా వరి దిగుబడి పెరిగింది: సీఎం



**హైదరాబాద్, నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు తో సంబంధం లేకుండా ఈ ఘనత సాధించినట్లు చెప్పారు. దీంతో కాళేశ్వరం వల్లే వరి సాగు పెరిగిందన్న భారాస ప్రచారం పటాపంచలైందన్నారు. తెలంగాణ రైతు దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. అన్నదాత శ్రమ వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అత్యధిక దిగుబడి ఘనత సాధించేందుకు కారణమైన ప్రతి రైతుకు రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

# జార్ఖండ్ ఖనిజ సంపదపై బిజెపి కన్ను



**రాంచి,నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** జార్ఖండ్ ప్రజలపై బిజెపికి ప్రేమ లేదని.. ఇక్కడి ఖనిజ సంపదపై కన్ను వేసిందని స్టార్ క్యాంపెనర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం సాయంత్రం ఆయన జార?ండ్ రాష్ట్రం బొకారో నియోజకవర్గంలోని శివండి, దుంది బజార్, ఆజాద్ నగర్ తదితర బ్లాక్‌లలో ఇండియా కూటమి పక్షాన ప్రచారం నిర్వహించారు. జార?ండ్ రాష్ట్రంలోని అపార ఖనిజ సంపదను అదానీ, అంబానీ లకు అప్పగించేందుకు బిజెపి యత్నిస్తోందని ఆరోపించారు. మీ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మీ సంపదను, వనరులను కాపాడే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జనాభా నిష్పత్తి ప్రకారం ఈ దేశ వనరులు, పంచాలని రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలోనూ ఎన్నికల ముందు ఇదే ప్రధాన అస్త్రంగా ప్రచారం చేశామని, ఆ రాష్ట్ర ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం.. జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు, సంపద పంచేందుకు తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభించామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే క్యాబినెట్లో తీర్మానం చేశామని, ఆ తర్వాత అసెంబ్లీలో ఏకగ్రీవంగా కుల గణనకు బిల్లు పాస్ చేయించామని.. ప్రస్తుతం తెలంగాణలో శరవేగంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలోనూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే.. ఇక్కడి సంపద ఈ ప్రాంత వాసులకే పంచుతామని అందుకు ఇక్కడ కూడా సమగ్ర కుటుంబ సర్వే చేపడతామని వివరాలు 2లో

# భాజపాతో దోస్తీకి ఎన్‌పీపీ కటీఫ్..

## మణిపుర్‌లో హింసపై అమిత్ షా సమీక్ష



**మణిపుర్,నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో మళ్లీ హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల సీఆర్‌పీఎఫ్ ఎన్‌కౌంటర్‌లో 10 మంది మృతి చెందడం, ఈ క్రమంలోనే మైతెయ్ తెగకు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం తాజా ఉద్రిక్తతలకు కారణమయ్యాయి.ఈ పరిణామాల నడుమ మణిపుర్‌లో కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. భాజపా ప్రభుత్వానికి ఎన్‌పీపీ మద్దతు ఉపసంహరించుకోగా.. అక్కడి తాజా పరిస్థితులపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమీక్ష నిర్వహించారు. ఉన్నతాధికారులతో సమావేశమైన ఆయన.. రాష్ట్రంలో శాంతిస్థాపనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహారాష్ట్రలో తన ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకుని దిల్లీకి తిరిగి వచ్చిన వెంటనే కేంద్ర మంత్రి ఈ సమావేశాన్ని వివరాలు 2లో

# లగచర్ల రైతులకు తెలంగాణ బీజేపీ పంగానామాలు : కేటీఆర్




**హైదరాబాద్, నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రక్షణ కవచంగా కమలదళం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మూసీ నిద్రపై కేటీఆర్ ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు.దోస్తును కాపాడేందుకు 'చీకటి' రాజకీయం, వారెవా తోడు దొంగల నాటకం అంటూ ఆరోపించారు.'కిషన్ రెడ్డి గారూ.. ఇప్పుడు మూసీ బాధితుల ఆక్రందనలు గుర్తొచ్చాయా? లగచర్ల ఘటన డైవర్షన్ కోసం కాదా మీ మూసీ నిద్ర? హైడ్రాను మొదట స్వాగతించింది మీరైతే.. బుల్డోజర్ లను అడ్డుకుంటామన్నది మేము! రేవంత్‌ను మొదట అభినందించింది మీరైతే.. మూసీ బాధితులకు భరోసానిచ్చింది మేము. అకస్మాత్తుగా మూసీ బాధితులు గుర్తుకు రావడానికి వెనుకున్న మతలబేంటి? ఎవరిని కాపాడటం కోసం? ఎవరిని ముంచడం కోసం? మరెవరిని వంచించడం కోసం? రేవంత్‌ను కాపాడటం కోసమే ఈ డైవర్షన్ డ్రామాలు. ) లగచర్ల రైతులకు తెలంగాణ బీజేపీ పంగానామాలు, మీ పాలి'ట్రిక్స్' ను గమనిస్తోంది తెలంగాణ.. ఆట కట్టిస్తుంది సరైన వేళ' అంటూ తీవ్ర విమర్శలు చేశారు.

## మేడారం జాతర, బతుకమ్మ పండుగపై కీలక వ్యాఖ్యలు



2లో

# కేటీఆర్‌ను కాపాడేందుకే.. మూసీపై డ్రామా: మహేశ్‌కుమార్ గౌడ్



**హైదరాబాద్, నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** భవిష్యత్ తరాల కోసమే మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం చుట్టామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. సీఎం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించాలని కోరారు.గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమది బుల్డోజర్ ప్రభుత్వం కాదని.. ఆ తరహా ప్రభుత్వం యూపీలో ఉందని అన్నారు. మోదీ ఆదేశిస్తే.. యోగీ పాటిస్తారని వ్యాఖ్యానించారు. లగచర్ల ఘటనలో కేటీఆర్ తప్పు బహిర్గతమైందన్నారు." కేటీఆర్‌ను కాపాడడానికే మూసీపై భాజపా, భారాసలు డ్రామాలాడుతున్నాయి. ప్రజల్లో వ్యతిరేకత భారాస నేతలు సృష్టించిన కట్టుకథ. అద్భుతంగా పరిపాలన చేస్తున్న ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎందుకు వస్తుంది? మూసీ పరివాహక ప్రాంతంలో ఒక్క రోజు నిద్రతో ఏం తెలుసుకున్నారో భాజపా నేతలు చెప్పాలి. ఎవరు అడ్డుపడినా మూసీ పునరుజ్జీవం ఆగదు. మూసీ పునరుజ్జీవంలో ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇస్తాం. సబర్మతిపై లేని అభ్యంతరం మూసీపై ఎందుకు? మార్పుకోసమే ప్రజలు అధికారం ఇచ్చారు. ఆ మార్పును చూపించబోతున్నాం. తెలంగాణ అభివృద్ధి విషయంలో మరో మాట లేదు. మూసీ పునరుజ్జీవంలో నష్టపోయిన వారిని ఆదుకుంటాం.భాజపా, భారాస రెండూ ఒకటే. ఒకరికొకరు సాయం చేసుకుంటున్నారు. కేటీఆర్‌పై వస్తున్న ఆరోపణలను పక్కదారి పట్టించడానికే భాజపా మూసీ నిద్ర నాటకమాడింది. మూసీ పునరుజ్జీవానికి సలహాలు, సూచనలు ఇస్తే తీసుకుంటాం. భారాస మాదిరిగా మాది నియంతృత్వ ప్రభుత్వం కాదు. హైదరాబాద్‌ను ప్రపంచ మహా నగరాల సరసన చేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర విజన్ ఉంది" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

# అధికార లాంఛనాలతో రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు



**తిరుపతి:నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):**

ఏపీ సీఎం చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఆయన స్వగ్రామం తిరుపతి జిల్లా నారా వారిపల్లెలో ప్రభు త్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, రామ్మూర్తి నాయుడి తనయుడు, సినీనటుడు నారా రోహిత్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తల్లిదండ్రుల అంతిమ సంస్కారాలు నిర్వహించిన చోటే రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు రామ్మూర్తినాయుడి పార్థివదేహానికి నివాళులర్పించారు. సినీనటుడు మోహన్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు నివాళులర్పించారు. శనివారం హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామ్మూర్తి నాయుడు కన్ను మూసిన సంగతి తెలిసిందే.

# ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు: మంత్రి పొన్నం



**హైదరాబాద్, నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఇస్తున్నట్లు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.దీని ద్వారా వినియోగదారులకు ఏడాదికి సుమారు రూ.లక్ష మిగులుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో రేపటి నుంచి కొత్త ఈవీ పాలసీ వస్తుందని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈవీ పాలసీ వివరాలను మంత్రి వెల్లడించారు."జీవో 41 ద్వారా తీసుకువచ్చిన ఈవీ పాలసీ 2026 వరకు ఉంటుంది. టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్‌పోర్టు బస్సులకు వందశాతం పన్ను మినహాయింపు. జంట నగరాల్లో ఈవీ బస్సులు తీసుకొస్తున్నాం. దిల్లీ మాదిరిగా హైదరాబాద్‌లో కాలుష్యం రాకుండా ఉండేందుకే ఈవీ పాలసీ తీసుకొచ్చాం. ప్రజలు విద్యుత్ వాహనాల కొనుగోలుపై దృష్టి పెట్టాలి" అని మంత్రి పొన్నం కోరారు.

## భాజపాతో దోస్తీకి ఎన్‌పీపీ కటీఫ్..

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. **మణిపూర్ సీఎం ఇంటిపై ఆందోళనకారుల దాడులు...** అంతకుముందు మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌తోపాటు ముగ్గురు మంత్రులు, ఆరుగురు ఎమ్మెల్యేల నివాసాలపై నిరసనకారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఇళ్లల్లోకి చొరబడి ఫర్నిచర్, వాహనాలు, ఇతర సామగ్రిని తగలబెట్టారని పోలీసులు తెలిపారు. ఆందోళనకారులను అదుపుచేయడానికి భద్రత సిబ్బంది పలుచోట్ల బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. ఇంఫాల్‌లో అధికారులు కర్ఫ్యూ విధించారు. ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపుర్, ఇంఫాల్ ఈస్ట్‌లో ఇంటర్నెట్ సేవలనూ నిలిపివేశారు. రాష్ట్రంలోని పరిస్థితులపై అల్లర్లపై కేంద్ర హోంశాఖ ఇప్పటికే అప్రమత్తమైంది. హింసాత్మక చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భద్రత బలగాలకు ఆదేశాలు జారీ చేసింది. **మద్దతు ఉపసంహరించుకున్న ఎన్‌పీపీ...** భాజపా ఆధ్వర్యంలోని మణిపుర్ సర్కారుకు తమ మద్దతును ఉపసంహరించుకున్నట్లు నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) అధ్యక్షుడు, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా ప్రకటించారు. "రాష్ట్రంలో శాంతిభద్రతల సంక్షోభాన్ని పరిష్కరించడంలో, సాధారణ స్థితిని పునరుద్ధరించడంలో బీరేన్ సింగ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. హింసాత్మక ఘటనల్లో అనేకమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి మా మద్దతును తక్షణమే ఉపసంహరించుకుంటున్నాం" అని భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డాకు రాసిన లేఖలో ఎన్‌పీపీ తెలిపింది. మణిపుర్ అసెంబ్లీలో మొత్తం 60 సీట్లు ఉండగా.. 53 స్థానాలతో ఎన్డీయే అధికారంలో ఉంది. ఇందులో ఎన్‌పీపీకి ఏడు సీట్లు ఉన్నాయి.

## మేడారం జాతర, బతుకమ్మ పండుగపై కీలక వ్యాఖ్యలు



**మహారాష్ట్ర,నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఆదివారం బల్లార్‌పూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బల్లార్పూర్ ఒక మినీ భారతదేశమని.. ఇక్కడ అన్ని ప్రాంతాల ప్రజలు కలిసి ఉంటారని అన్నారు. మన బతుకమ్మ, మన సమ్మక్క సారక్క జాతర ఇక్కడ ఈ నేలపై జరుగుతుందని తెలిపారు. కొంతమంది హైదరాబాద్ నుంచి వచ్చి మన సమ్మక్క సారక్క జాతరను, బతుకమ్మను అపహాస్యం చేస్తారని ఆవేదన చెందారు. అన్ని మతాలను సమానంగా చూసే మన సనాతన ధర్మంపై దాడి జరిగితే తాను కచ్చితంగా బయటకు వస్తాను, పోరాడుతాను అని ప్రకటించారు.జనసేన పార్టీని బలంగా తీసుకెళ్లడంలో మహారాష్ట్ర స్ఫూర్తి కూడా ఉందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్, బాలసాహెబ్ ఠాక్రే ఈ ఇద్దరి స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. శతాబ్దాల ఎదురు చూపుల తర్వాత అయోధ్యలో రామమందిరం నిర్మించుకున్నామని అన్నారు. ఇది దేశ ప్రజల అదృష్టం అని చెప్పారు. ఆ ఆలయానికి తలుపులు ఇక్కడ టేకుతో తయారు అయ్యాయని అన్నారు. శివసేన – జనసేన రెండు కూడా సనాతన ధర్మ పరిరక్షణ కోసం పని చేసేవే అని స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ లేని భారతదేశాన్ని ఊహించుకోగలమా? ఒకవేళ ఆర్ఎస్ఎస్ లేకపోయి ఉంటే దేశం ఇంత బలంగా ఉండేదా? అని అన్నారు.

## మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణంలో కీలక ముందడుగు

**మామునూరు:నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణంలో మరో ముందడుగు పడింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం జీవో విడుదల చేసింది.ఎయిర్‌పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ.. ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను సిద్ధం చేయాలని ఎయిర్‌పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది.మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్‌పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్‌వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది.

# జార్ఖండ్ ఖనిజ సంపదపై బిజెపి కన్ను

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సంపద ఎవరి వద్ద ఉంది, ఉద్యోగాలు ఎవరికి వొచ్చాయి వంటి అన్ని వివరాలు తెలుస్తాయి అన్నారు. ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ సైనికుడిగా, మీ అందరితో ఇక్కడ మాట్లాడడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను, జార?ండ్ రాష్ట్ర పార్టీకి సేవ చేసే అవకాశాన్ని కల్పించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ధన్యవాదాలు అన్నారు. తాను 20 ఏళ్లకు పైగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేతగా , ప్రస్తుతం డిప్యూటీ సీఎం గా వివిధ హోదాల్లో పనిచేస్తున్నానని తెలిపారు. జార?ండ్ తరహాలోనే తెలంగాణ ప్రజలు మా నీళ్లు, నిధులు, నియామకాలు మాకు కావాలని సుదీర్ఘ పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారని వివరించారు. ప్రత్యేక రాష్ట్రాన్ని మొదట 10 సంవత్సరాల పాటు పాలించిన వారు రాష్ట్ర సంపద, వనరులను దోచుకున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు నాలుగు నెలలపాటు విరామం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా తాను మహా పాదయాత్ర నిర్వహించానని వివరించారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, సంపదను 10 ఏళ్లు పాలించిన వారు ఎలా దోచుకున్నారో ప్రజలందరికీ వివరించానని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర సంపదను సామాన్యులకు పొందుతామని తెలిపాం, అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను ఒకటి తరువాత ఒకటి అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రిగా 200 యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు ఉచితంగా విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ పథకాలు చేపట్టామని తెలిపారు. జార?ండ్ రాష్ట్రంలోనూ మహాకూటమి అధికారంలోకి రాగానే తెలంగాణ తరహాలో ఏడు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మహాకూటమి అధికారులకు రావడం ఖాయం, చివరి రెండు రోజులు మహాకూటమి, నాయకులు కార్యకర్తలు అవిశ్రాంతంగా శ్రమించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా సమిష్టిగా ప్రచారం చేసి ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు నిజాం అన్సారి, మహేష్ సింగ్, గులాబ్ హుస్సేన్ తోపాటు స్థానిక కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుట్ర రాజకీయాలు కాంగ్రెస్‌కు అలవాటు లేదు: దామోదర రాజనర్సింహా



**ఆందోల్:నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం గత 10 ఏళ్లలో అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, రూ.50 వేల కోట్ల అప్పు తీర్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు.అధికారంలోకి వచ్చి కనీసం 10 నెలలు కాకుండానే ప్రభుత్వంపై కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్‌లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల్లో ఆయన మాట్లాడారు. "లగచర్లలో కలెక్టర్‌పై దాడికి పాల్పడి కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఉచ్చు బిగుసుకుంటుండటంతో కొంతమంది దిల్లీకి పోయారు.ఇవన్నీ కొంతమందికి పుట్టుకతో వచ్చిన బుద్ధులు.. కాంగ్రెస్‌కు అలవాటు లేదు. గూండాయిజాన్ని, రౌడీయిజాన్నీ రూపుమాపాలి. కాంగ్రెస్ కార్యకర్తలందరూ సంఘటితం కావాలి" అని దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు.

## మహారాష్ట్ర నుంచే ఆ విధానానికి చెక్ పడాలి



**నాందేడ్,నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాందేడ్ నియోజకవర్గంలో పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ కూటమిని ఓడించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో ఇండియా కూటమి గెలవడం వలన, భవిష్యత్‌లో రాహుల్ గాంధీ పీఎం అయ్యేందుకు మార్గం సులువుగా ఉంటుందని అన్నారు. దేశ వ్యాప్తంగా కార్పొరేట్ పాలన పోవాలని, మహారాష్ట్ర నుంచే ఆ విధానానికి చెక్ పడాలని వివరించారు. పేదోళ్ల కడుపు కొట్టి, పెద్దోళ్లకు పెద్దపీట వేస్తున్న మోడీ, అమిత్?షాల బీజేపీని పాతరేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణ కాపాడాలంటే కాంగ్రెస్ కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.గతంలో బీజేపీ ప్రజాస్వామ్యంలోని ప్రజల తీర్పును కించపరిచిందని, మహారాష్ట్రలో ప్రభుత్వాలను ఏ విధంగా కూల్చారో? మరోసారి గుర్తు చేసుకోవాలని కోరారు. ప్రజల అభిప్రాయాలను తుంగలో తొక్కి, కార్పొరేట్ వ్యవస్థను పెంచేందుకు బీజేపీ ఏక్ నాథ్ షిండేలను తయారు చేసిందన్నారు. ఇప్పుడు ఏ రాష్ట్రంలోకి వెళ్లినా, ప్రభుత్వాలను కూల్చాలంటే ఏక్ నాథ్?షిండే రావాలని వ్యంగ్యంగా విమర్శలు చేస్తున్నారని వివరించారు. ఇది మహారాష్ట్రకు అగౌరవంగా ఉన్నదన్నారు. కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## తెలంగాణలో ఇద్దరు సీఎంలు: కేంద్రమంత్రి బండి సంజయ్

**సంగారెడ్డి:నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నటనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు.సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ అమాయకంగా నటిస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు కాళేశ్వరం కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్‌లో అరెస్టులు చేస్తామన్నారని చెప్పారు. భారాస నేతలు కాంగ్రెస్ హైకమాండ్‌ను కలవగానే కాళేశ్వరం కుంభకోణం ఎటు పోయిందో అని ఎద్దేవా చేశారు."కేటీఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందా? ధరణిలో భారాస నేతలను అరెస్టు చేస్తామన్నారు. దీపావళి ముందు బాంబులు పేలుతాయన్నారు.. సంక్రాంతి కూడా రాబోతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్, భారాస కలిసి నాటకాలు చేస్తున్నాయి. తెలంగాణలో ఇద్దరు సీఎంలు ఉన్నారు.. ఒకరు రేవంత్‌రెడ్డి .. మరొకరు కేటీఆర్. ఫార్ములా–ఈ రేసింగ్‌లో కుంభకోణం జరిగినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. భాజపాను అడ్డుకోవడానికి భారాస, కాంగ్రెస్ డ్రామాలు చేస్తున్నాయి. భారాస విధ్వంసకర పార్టీ.. దాన్ని నిషేధించాలి. అలాంటి పార్టీ నేతలను నియంత్రించాల్సిన బాధ్యత సీఎందే. ఆయన అసమర్థత వల్లే భారాస నేతలు ఇలా వ్యవహరిస్తున్నారు" అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మళ్లీ ఢిల్లీకి కేటీఆర్.. హాట్ టాపిక్‌గా మారిన సడన్ టూర్



**హైదరాబాద్, నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రేపు ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. లగచర్లలో ఫార్మా కంపెనీని వ్యతిరేకిస్తున్న బాధిదులు, రైతులతో కలిసి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదు చేయబోతున్నట్లు సమాచారం.కాగా, ఇప్పటికే రైతులు, ఫార్మా కంపెనీ బాధితులు ఢిల్లీ చేరుకున్నారు. రేపు సాయంత్రం కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి.. రైతులతో కలిసి స్వయంగా కమిషన్‌కు వెళ్లి కంప్లైంట్ చేయనున్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవలే లగచర్లలో ఫార్మా కంపెనీని వ్యతిరేకిస్తున్న రైతులు.. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన వికారాబాద్ కలెక్టర్‌పై, అధికారులపైన దాడికి పాల్పడ్డారు.సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం అయిన కొడంగల్‌లో ఈ ఘటన జరుగడంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ క్రమంలోనే దాడికి కారణమైన పలువురిని అరెస్ట్ చేసి జైలుకు పంపింది. అయితే తమపై పోలీసులు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారంటూ ఫార్మా బాధితులు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేయాలని ఫిక్స్ అయ్యారు. అంతేకాదు.. జాతీయ మానవహక్కుల కమిషన్‌లో కూడా రాష్ట్ర ప్రభుత్వంపైన, పోలీస్‌లపైన ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నారు.

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం లక్ష్యం: మంత్రులు సురేఖ, సీతక్క



**హనుమకొండ:నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని తెలంగాణ మంత్రులు కొండా సురేఖ, సీతక్క అన్నారు.రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా హనుమకొండలో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సోమవారం నిర్వహించే ఈ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు. సభావేదికకు ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంగా పేరు పెట్టామన్నారు. హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరు ఆరింటిలో ఐదు గ్యారంటీలను అమలు చేశామని కొండా సురేఖ చెప్పారు. హైదరాబాద్ తర్వాత వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారన్నారు. వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు తెలిపారు. శతాబ్దాల తర్వాత కులగణన చేపడుతున్నామని.. ఇది సాధారణ విషయం కాదన్నారు. తెలంగాణ వేదికగా దీన్ని నిర్వహించడం చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. రైతుల విషయంలోనూ తమ ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదన్నారు. సంక్షేమం, అభివృద్ధితో ముందుకెళ్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం ఖజానాను దివాళా తీయించిన పరిస్థితుల్లో సీఎం రేవంత్ ధైర్యంగా ముందుకెళ్తున్నారన్నారు.సీతక్క మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన ప్రగతి నివేదన సభ ఇది అని చెప్పారు. 22 జిల్లాల్లో ఇందిరా మహిళా భవన్‌లు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. భారాస ప్రభుత్వం పదేళ్లలో 21 లక్షల మందికే రుణమాఫీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే 23 లక్షల మందికి రుణమాఫీ చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా భారాస అడ్డుకుంటోందని ఆరోపించారు. భారాస, భాజపాకు రాజకీయాలు తప్ప ప్రజా సంక్షేమం పట్టదని ఆక్షేపించారు.

## భయానక పరిస్థితుల్లో మూసీ పరివాహక ప్రజలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** పేదలపై రాష్ట్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంతంలో రాత్రి బస చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.అక్కడి ప్రజలు భయానక పరిస్థితుల్లో ఉన్నారని చెప్పారు. సుమారు 10 మంది గుండె పోటుతో మృతి చెందారని తెలిపారు. ప్రజాపాలన అంటే ఇళ్లు కూలగొట్టడమా అని ప్రశ్నించారు. మూసీలోకి మురికి నీరు రాకూడదంటే రూ.వేల కోట్లు కావాలన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీకి.. కృష్ణా, గోదావరి జలాలు ఎలా తెస్తారో చెప్పాలన్నారు. ఇళ్లు కూల్చకుండా దీన్ని అభివృద్ధి చేయాలని కిషన్‌రెడ్డి చెప్పారు.**సుందరీకరణ అంటే ఇళ్లు కూల్చడం కాదు: ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి** మూసీ సుందరీకరణకు భాజపా వ్యతిరేకం కాదని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. కానీ ఇందు కోసమని చెప్పి పేదల ఇళ్లు కూలుస్తామంటే ఊరుకోమన్నారు. ప్రజలు ఒప్పుకొంటే మూడింతల పరిహారం ఇచ్చి తీసుకోవాలన్నారు. మూసీ సుందరీకరణ అంటే ఇళ్లు కూల్చడం కాదు.. నీటిని శుద్ధి చేయడం అని ఎద్దేవా చేశారు.

# 19న సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనను విజయవంతం చేయాలి

- పార్టీ శ్రేణులకు, నాయకులకు పిలిపించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- సీఎం సభకు భారీ జనసమీకరణ చేయాలి



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 19న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన, హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న మహిళా సదస్సు బహిరంగ సభను దిగ్విజయం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఘనపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలాల వారీగా నియమించిన ఇన్‌చార్జీలు, స్థానిక కాంగ్రెస్ ముఖ్యనేతలతో ఎమ్మెల్యే సమావేశమై పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గం నుండి పదివేల మందిని సభ స్థలికి చేరే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కాంగ్రెస్ పని చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా కొనసాగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్లో రైతుల కోసం రూ. 72000 కోట్లను కేటాయించగా ఇప్పటికే రూ. 18 వేల కోట్లతో రుణమాఫీ చేశామని, మిగిలిన 13 వేల కోట్లు డిసెంబర్ వరకు విడుదల చేస్తామన్నారు. రైతు భరోసాను కూడా త్వరలోనే ఇస్తామని చెప్పారు. ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రైతుల ఖాతాలో జమచేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేశామని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే వంట గ్యాస్, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి కాంగ్రెస్ పార్టీలు సభ్యత సం స్కారం లేకుండా రాజకీయ అక్కస్సుతో మితిమీరిన విమర్శలు చేస్తున్నాయంటు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అబివృద్దే నా ధ్యేయం



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గాన్ని రెట్టింపు అభివృద్ధి చేసి తన మార్కు చూపిస్తానని వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రతిపాదనలు 10 రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే అందులో 6 మంజూరు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గనికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకులం, ప్రస్తుతం ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు ఇవ్వడం జరిగిందని అన్నారు. రెవిన్యూ డివిజన్ గా ఏర్పడిన ఘనపూర్ లో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కాంప్లెక్స్ ను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందన్నారు. అంతేకాకుండా ఘనపూర్ మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మంజూరు తో పాటు, ఘనపూర్ ను మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఘనపూర్ నుండి నవాబ్ పేట, నష్కల్ నుండి పాలకుర్తి కాల్వ పనులు త్వరలో ప్రారంభం కానున్నయని అన్నారు. మల్లన్న ఎత్తిపోతల ప్రాజెక్టు రెండు లిఫ్ట్ పనులను జూన్ లో పూర్తిచేసి ప్రజలకు గోదావరి నీళ్లు అందిస్తామని పేర్కొన్నారు. రఘునాథ్ పల్లి వేలేరు మండలాలకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు మజూరుతో పాటు చిల్పూర్ లో ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 300 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలోని నిరుపేదలకు త్వరలో 6,000 వేల ఇందిరమ్మ ఇండ్లను అందించబోతున్నామని వెల్లడించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులపై ప్రభుత్వం దాడి హేయమైన చర్య: సేవాలాల్ సేన

**కాసిపేట ప్రతినిధి, అక్టోబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా కాశిపేట మండలంలోని సోమగూడెం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సేవలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజిమెరా తిరుపతి నాయక్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో లగచర్లలో గ్రామంలో గిరిజనులపై జరిగిన ప్రభుత్వ దాడిని బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి అని అన్నారు. పసి పిల్లలను, మహిళలను, తేడా చూడకుండా పోలీసులు గిరిజనులందరిపై వారి ప్రతాపం చూపిస్తున్నారని ఇది అప్రజాస్వామీకం అని పేర్కొన్నారు. ప్రభుత్వం భేషరతుగా గిరిజనులపై నమోదు చేసిన కేసులను వెంటనే వాపస్ తీసుకోవాలని లేనియెడల రేవంత్ సర్కార్ పై సేవలాల్ సేన పోరాటం కొనసాగుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జాదవ్ గజానంద్ నాయక్ , లంబడి తండ కె సేవాలాల్ సేన గ్రామ అధ్యక్షులు బానోతు రాజునాయక్, బానోత్ పరుశురాం నాయక్ , భూఖ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అవినీతికి కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబం..!




**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):**పది ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నిరంకుశ పాలన కొనసాగించి తెలంగాణ రాష్ట్ర వనరులను కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. ఆదివారం స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కల్వకుంట్ల కుటుంబ సభ్యులు అధికారం అడ్డుపెట్టుకొని చేసిన అవినీతి ఆక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని, ఇప్పటికే కేసీఆర్ కూతురు లిక్కర్ కుంభకోణంలో జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారని, కల్వకుంట్ల కుటుంబం అవినీతికి పాల్పడకపోతే, ఏ తప్పు చేయకపోతే జైలుకు ఎందుకు వెళ్లారో ప్రజలకు చెప్పాలన్నారు. బిజెపి ఉద్దేశపూర్వకంగా జైలుకు పంపితే ఎందుకు తప్పు పట్టడం, ఎందుకు విమర్శించడం లేదని, తప్పు చేశారు కాబట్టే మౌనంగా ఉంటున్నారని విమర్శించారు. గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు కేటీఆర్ ముందుగానే నేను జైలుకు వెళ్లడానికి సిద్ధమంటూ ప్రకటనలు చేస్తూ ప్రజల సానుభూతి పొందడానికి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. కెసిఆర్, హరీష్ రావులు కాళేశ్వరం అవకతవకలపై కమిషన్ ముందు హాజరు కాక తప్పదని అన్నారు. కేసీఆర్ కుటుంబం ధరణిని అడ్డుపెట్టుకొని వందల ఎకరాల అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. రైతులను ఏనాడు పట్టించుకోని బిజెపి రైతుల రుణమాఫీ మీద విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. బిజెపి, బీఆర్ఎస్ చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. కడియం శ్రీహరి రాజకీయ జీవితంలో డబ్బు తీసుకున్న చరిత్ర లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాలనలో అవినీతి అక్రమాలకు ఆస్కారం లేదని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు, శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఐనవోలు మండల వనమాల కనపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఇలాసరపు రాజు గౌడ్ శనివారం గుండెపోటుతో మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే నాగరాజు వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు దుసరి అఖిల్ గౌడ్ తండ్రి దుసరి కనకయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా.., వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే వెంట ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, కాజీపేట మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తొట్ల రాజు యాదవ్, నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మనుపాటి రాజు మరియు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# క్రీడలతో ఐక్యతాభావం పెంపు కరివేద సదాశయం స్పూర్తివంతం...

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...



**శంకరపట్నం, నవంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** క్రీడల వల్ల ఐక్యత భావాన్ని పెంపొందించడం సాధ్యపడుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలోని ఎస్సారెస్పీ మైదానంలో చింతగుట్ట గ్రామానికి చెందిన దివంగత కరివేద సదాశివరెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల ప్రగతికి తోడ్పాటు అందించిన సదాశివరెడ్డి పేరిట క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ముదావహమని పేర్కొన్నారు. రైతుల విషయంలో ఆయన చూపించే శ్రద్ధ, తోడ్పాటు అందరికీ స్ఫూర్తివంతమన్నారు. క్రీడల వల్ల విద్యార్థులు, యువతి యువకుల్లో ఐక్యమత్యాన్ని పెంపొందించవచ్చున్నారు. ముఖ్యంగా క్రికెట్ టోర్నమెంట్ లు యువకుల్లో ఐక్యతను పెంచుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ టోర్నమెంట్లు విరివిగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం ఈ టోర్నమెంట్ విజేత మొగిలిపాలెం జట్టుకు, రన్నరప్ తురకల మద్దికుంట జట్టుకు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ కప్పుతోపాటు ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోపగాని సారయ్య, మాజీ మండలాధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి పార్టీ నాయకులు కీసర సంపతి, బండారు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేద విద్యార్థికి నిలువెత్తు సహాయం:ఎమ్మెల్యే కవ్వంపల్లి



**శంకరపట్నం, నవంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి గొర్రె అంజన్ కి నీట్ కాలికట్ కాలేజీ కేరళలో రెండో సంవత్సరం చదువుతున్నాడు. పరీక్షలకు ఫీజు కట్టే ఆర్థిక స్థోమత లేకపోవడంతో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణని సంప్రదించగా వెంటనే 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి చదువు పూర్తి అయ్యే వరకు అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు.

# వివాహ వేడుకకు హాజరైన చల్మెడ...



**వేములవాడ, నవంబర్ 17 (పీసీ డబ్ల్యూ న్యూస్):** చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన తిప్పని రాజయ్య లక్ష్మి దంపతుల కుమార్తె వేడుకకు హాజరై ఆశీర్వదించిన బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహ రావు వారి వెంట మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, గ్రామ మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పని అజయ్, కేడీసీసి డైరెక్టర్ జలగం కిషన్ రావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ మార్కెట్ డైరెక్టర్ పోతరాజు నగేష్, నాయకులు చిలక పెంటయ్య, రమేష్, ఈర్లపల్లి రాజు, రమేష్ రావు, పోతరాజు తిరుపతి, ఏ రెడ్డి రాజిరెడ్డి లచ్చిరెడ్డి బొడ్డు రాజేష్ శ్రీనివాస్, లింగాల మల్లయ్య, సిరికొండ మల్లయ్య, పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

- పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**టేకుమట్ల, నవంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి మల్లయ్య సరోజన దంపతుల కూతురు రజిత ప్రమోద్‌ల వివాహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే శ్రీ గండ్ర సత్యనారాయణ రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు తమ వెంట భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి టేకుమట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం మాదం కొమరయ్య టేకుమట్ల టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి గౌడ్ కోరే చందు చిరంజీవి మహేందర్ సతీష్ రావు ప్రవీణ్ రావు మాజీ ఎంపీటీసీ గంధం సారయ్య కత్తి సంపత్ పంగిడిపల్లి గ్రామ అధ్యక్షులు కోసన మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

**కరీంనగర్ టౌన్, నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాలో గ్రూప్-3 పరీక్ష మొదటి రోజు ఆదివారం ప్రశాంతంగా జరిగింది. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. హాల్ టికెట్, గుర్తింపు కార్డు పరిశీలించి.. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అభ్యర్థిని లోనికి పంపించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు, పరీక్షలు ముగిసిన తర్వాత కొంత సేపు పరిక్ష కేంద్రాల వద్ద ట్రాఫిక్ కు అంతరాయం జరిగింది, ట్రాఫిక్ పోలీసులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణ చేశారు.



# సీఎం సభకు పదివేలపైన హాజరుకావాలి

**- కార్యకర్తలందరూ భారీగా తరలిరావాలి**

**- నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి**



**నర్సంపేట, నవంబర్ 17, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం నుండి పదివేల మంది కార్యకర్తలను వరంగల్లో రేపు జరిగే ప్రజాపాలన విజయోత్సవ సభకు తరలించాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నాయకులకు సూచించారు. ఈ విషయమై నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యే సమావేశానికి నర్సంపేట నియోజకవర్గం నుండి 10 వేల పైన కార్యకర్తలను హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, రామనంద్,మండల అధ్యక్షులు గోపాలు నాయక్,తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ హరిబాబు,అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, మంద యాకయ్య,మొగిలి వెంకట్ రెడ్డి, సాంబరెడ్డి,వేముల సాంబయ్య, వీరా రెడ్డి,నరేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు. రేపు జరిగబోయే ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డితో దొంతి మాధవరెడ్డి కలిస్తే నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంతోషం మాములుగా ఉండదని కార్యకర్తలు అనుకుంన్నారు.మరి ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# బిఆర్ఎస్, బిజెపిలా మాటలు చెప్పే ప్రభుత్వం కాదు

**● 500 బోనస్ తో హర్షం వ్యక్తం చేసిన రైతులు ● కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఒక్కొక్కటిగా చేసి చూపిస్తుందన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**తొరూరు ప్రతినిధి, నవంబర్ 17, (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా రైతులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకుంటున్నారని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీ లాగా మాటలు చెప్పే ప్రభుత్వం కాదు అని కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పిన చేతుల్లో చేసి చూపించే ప్రభుత్వం అని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం రెండు రోజులలోనే 500 రూపాయలు బోనస్ వారి ఖాతాలో పడిందని గుర్తు చేశారు. తాజాగా ఇరవెన్ను గ్రామంలో ఒక రైతు అమ్మిన వడ్లకు అతని బ్యాంకు ఖాతాలో 500 రూపాయలు బోనస్ పడిందని ఆనందం వ్యక్తం చేశారు. వరి ధాన్యంఅమ్మకంలో 500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని రైతుల కళ్ళలో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

**చిట్యాల, నవంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం,జూకల్ గ్రామంలోని BNR% ఫంక్షన్ హాల్ నందు జరిగిన చిట్యాల వాస్తవ్యులు చేరి అయిలక్క – ఆగయ్య గార్ల మనువడు చి.ప్రణయ్ – చి.ల.సౌ శ్రావణి గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి, శు భాకాంక్షలు తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి వెంట చిట్యాల మండల పార్టీ ప్రెసిడెంట్ అల్లం రవీందర్, చిట్యాల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్,PACS చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్,మాజీ సర్పంచ్ మహేందర్, మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్, సీనియర్ నాయకులు పాంప్రాల వీరస్వామి,ఏరుకొండ రాజేందర్,పెరుమాండ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేయాలి...

**● NTPC ప్రజాభిప్రాయ సేకరణలో అభిప్రాయాలు చెప్పుకునే విధంగా ప్రజలకు స్వేచ్ఛనివ్వాలి ● సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య పిలుపు..**




**గోదావరిఖని,నవంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆదివారము రోజు సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశము గోదావరిఖని లో జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తాను ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా తాత్సారం చేయడం సరికాదని, వెంటనే యిచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ (ఎం–ఎల్) మాస్లైన్ ( ప్రజాపంథా) డిమాండ్ చేసింది. సీపీఐ(ఎం–ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సమావేశాలు ఖమ్మంలో నవంబర్ 14,15,16 తేదీలలో జరిగాయి ఈ సమావేశంలో పలు రాజకీయ అంశాలను పలు సమస్యలను చర్చించింది. భవిష్యత్తు కార్యక్రమాలను తీసుకున్నది వికారాబాద్ జిల్లా లగచర్ల తదితర గ్రామాలపై పోలీసుల దాడులు ఆపాలి. అక్రమ అరెస్టులు ఆపాలి. రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి. రైతులు తమ భూముల రక్షణ కోసం చేసిన పోరాటాన్ని సీపీఐ (ఎం–ఎల్) మాస్లైన్ బలపరుస్తున్నది. భూములు కోల్పోతున్న రైతుల అభీష్టం మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. బలవంతంగా భూములు తీసుకోవద్దు. ఫార్మ కంపెనీల ప్రయోజనాలకు అనుకుణంగా నిర్ణయం తీసుకోవడం అన్యాయం. సీపీఐ (ఎం–ఎల్) మాస్లైన్ బృందం లగచర్ల సందర్శిస్తుంది. రైతులకు మద్దతు యిస్తుంది. పత్తి రైతుల పంటను తేమతో సంబంధం లేకుండా సీసీఐ అన్ని సెంటర్లు కొనుగోలు చేయాలి. సీసీఐ నత్తనడకను కొనగోలు చేయడం, ఖరీదు దార్లతో కుమ్మక్కయి రైతుల పంటలను నిరాకరిస్తున్నారు. కానీ వ్యాపారస్థుల పంటలను పెద్దఎత్తున కొనుగోలు చేస్తున్నారు. బయట మార్కెటులో ధరలు తగ్గించి కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల పంటను కొనుగోలు చేయాలి. అలానే దాన్యం కొనుగోళ్లు కూడా వెంటనే చేయాలి. అన్ని రకాల దాన్యానికి ప్రభుత్వం బోనస్ యివ్వాలి.సీపీఐ(ఎం–ఎల్) లైన్ ప్రజా పంథా ప్రతినిధి బృందాలు మార్కెట్లను సందర్శించి అక్కడి సమస్యలపై ఆందోళనలు నిర్వహించాలి ఉచిత గ్యాస్, కరెంట్ వినియోగాదారులకు అందరికి అందితీరాలి. చాలమంది టెక్నికల్ కారణాలతో నిరాకరిస్తున్నారు. దీనిపై స్థానికంగా ప్రచారం చేసి ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిస్తున్నాం స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం యిచ్చి, బస్సులను (3000) వేలు తగ్గించారు. దీనితో ప్రయాణికులు అరిగోస పడుతున్నారు. స్టాప్లో ఆగక, లోపల జాగలేక ఎన్నో యిబ్బందులకు గురవుతున్నారు. ప్రయాణికులకు సరిపడా ఐస్సులనపు వేయాలని, స్త్రీలకు ఉచితం యిచ్చి, వారిని అవమానించే విధంగా వ్యవహరించడం సరికాదు.దీనిపై డిసెంబర్ (4)వ తేదీన డిపోలముందు, హైదరాబాద్లో బస్ భవన్ ముందు ధర్నాలు చేయాలని . దేశంలో మోదీ ప్రభుత్వం విద్వేషాలను రెచ్చగొట్టడమే ఒక విధానంగా పెట్టుకుందని, విద్వేష ఉన్మాద విధానాలను అనుసరిస్తుందని అన్నారు.మహారాష్ట్ర, హార్యాణ, జార?ండ్ ఉపఎన్నికలలో తన స్థాయిని విడిచి ప్రసంగిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతుందని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో ఆదివాసీ ప్రజల నిర్మూలనకు పూనుకుంటుందని విమర్శించారు. వేలదిమంది సైన్యాన్ని దింపి,కేంద్ర ప్రభుత్వం యుద్ధం చేస్తుందని విమర్శించారు. బూటకపు ఎన్ కౌంటర్లు పెద్ద ఎత్తున చేస్తుందన్నారు.రాష్ట్రంలోని రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయగపోగా, హైడా పేరుతో, ఫార్మకంపెనీ కోసం భూసేకరణ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నరని అన్నారు. రాష్ట్రములోని ప్రజల సమస్యలను దృష్టి మళ్ళీంచడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ క్రీడ సడుపుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య మటాల యద్ధం ప్రజల కోసం కాదని, వారి అధికార ప్రయోజనాల కోసం చేస్తుందని అన్నారు.%చీూజ% నూతనంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ ప్లాంట్ కోసం జరగనున్న ప్రజా అభిప్రాయ సేకరణలో ప్రజలంతా స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పుకునే వెసులుబాటు కల్పించాలని డిమాండ్ గతంలో ఎన్టిపిసి ఏర్పాటులో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ సమావేశంలో సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ జిల్లా నాయకులు తోకల రమేష్ , గుమ్మడి వెంకన్న అదేపు శంకర్ గూడూరి వైకుంఠం, గొల్లపల్లి చంద్రయ్య పెండ్యాల రమేష్ , కోడిపుంజుల లక్ష్మి, కట్ట తేజేశ్వర్ , తిగుట్ల రాములు, కాలువల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సేఫ్టీ మోకులు ఇచ్చేలోపు గౌడన్న ప్రాణాలు గాలిలోనే హరి

**● గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలను ప్రభుత్వం అందజేయాలి**

**● గీత కార్మికుడు తాళ్లపెల్లి చందు గౌడ్ డిమాండ్**

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, నవంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** గీత కార్మికులు వెంటనే సేఫ్టీ మోకులు అందజేయాలని గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికు డు తాళ్లపెల్లి చందు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోజుకు ఏదో ఒక చోటు గీత కార్మికుడు తాటి చెట్ల పై నుండి మరణిస్తున్నారని, మృతిచెందిన కుటుంబాలకు వెంటనే ప్రభుత్వం పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందజేయాలని కోరారు. ప్రభుత్వం సేఫ్టీ మోకులు గ్రామాలకు పది చొప్పున ఇస్తే మిగతా వాళ్ళు పరిస్థితి ఎట్లా అని గీత కార్మికులు వాపోయారు. ప్రభుత్వం సేఫ్టీ మోకులు ఇచ్చేలోపు గౌడన్నప్రాణాలు గాలిలోనే కలిసిపోతున్నాయి. అధికారులును సేఫ్టీ మోకులు అడుగుతే పోతన్న లేని సమాధానంలు చెప్తున్నారని అన్నారు. అలాగే కల్లు గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందజేయాలని వెంటనే ప్రభుత్వం స్పందించి గీత కార్మికులు సేఫ్టీ మోకులు ఇచ్చి ప్రాణాలు కాపా డాలి గీత కార్మికుడు తాళ్లపెల్లి చందు గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



# ఎంఐఎం పార్టీని గెలిపించండి.. హైదరాబాద్ తరహా అభివృద్ధి జరిపిస్తాం...

**● నాందేడ్ విద్యార్థుల, యువకుల భవిష్యత్తుకై ఎంఐఎం పార్టీని గెలిపించండి... ● ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ బహిరంగ సభను విజయవంతం చేయండి ● ఎంఐఎం అభ్యర్థి తరపున నాందేడ్ ఖేలీ మార్కెట్, వాజేగాంలో..ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, గులాం అహ్మద్ ఎన్నికల ప్రచారం..**




**కరీంనగర్ జిల్లా, నవంబర్ 16(పీసీడబ్ల్యూ న్యూస్):** నాందేడ్ దక్షిణ నియోజకవర్గ ఎంఐఎం పార్టీ అభ్యర్థి సయ్యద్ మొయిన్ ను గెలిపిస్తే.. బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ అన్నదమ్ములు కలిసి హైదరాబాద్ మహా నగరాన్ని అభివృద్ధి చేసినట్లు, నాందేడ్ నగరాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని, నాందేడ్ సిటీ విద్యార్థులు, యువకుల భవిష్యత్తు కోసం ఎంఐఎం పార్టీ అభ్యర్థి సయ్యద్ మొయిన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంఐఎం పార్టీ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తో పాటు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం నాందేడ్ దక్షిణ నియోజకవర్గం లోని కేలీ మార్కెట్ వాజేగావ్ ప్రాంతాల్లో ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కౌసర్ మొహియోద్దీన్ నాయకత్వంలో.. జిహెచ్ఎంసి కార్పొరేటర్లతో కలిసి గులాం అహ్మద్ హుస్సేన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం నాందేడ్ పట్టణంలోని దేగ్ లూర్ నాకా, ఉర్దూ ఘర్ వద్ద నిర్వహించ తలపెట్టిన అక్బరుద్దీన్ ఓవైసీ హాజరవుతున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు కనీసం 25 వేల మంది పాల్గొనే ఈ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావాలన్నారు. నాందేడ్ పట్టణాన్ని ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము నగరంలో కలియతిరిగి పరిశీలిస్తే ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాలపై చిన్న చూపు చూస్తూ ఈమూడు వర్గాల ప్రజలు నివాసముంటున్న కాలనీలను అభివృద్ధిలో వెనుకబాటుతనానికి గురయ్యాయని, దీనంతటికీ కారణం బిజెపి శివసేన తోపాటు కాంగ్రెస్ పార్టీ కూటమి కూడా ప్రధాన కారణమని ఆరోపించారు. నాందేడ్ పట్టణంలో కేజీ టు పీజీ ఉచిత విద్యతోపాటు, గ్రామీణ పట్టణ ప్రాంతాల ప్రజల కోసం ఉచిత బస్తీ దవాఖానాల ఏర్పాటు, నాందేడ్ ను స్మార్ట్ సిటీగా మార్చి సైడ్ డ్రైనేజీలు, సిసి రోడ్లు, బీటీ రోడ్లు, ఉచిత త్రాగునీటి వసతి, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ, ఎల్ఈడి విద్యుత్ దీపాలతో నగరంలో కనీస మౌలిక వసతుల ఏర్పాటుకు హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. మహారాష్ట్ర ను పరిపాలించిన కాంగ్రెస్ కూటమి, బిజెపి శివసేన కూటమిలు కలిసి నాందేడ్ నగర అభివృద్ధిని సర్వనాశనం చేశాయని విమర్శించారు. నాందేడ్ పట్టణ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా శాస్త్రీయ కోణంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత ఎంఐఎం పార్టీదని, నాందేడ్ లో మూతబడిన బట్టల మిల్లును, పేపర్ మిల్లును తెరిపిస్తామని హామీ ఇచ్చారు. ఇదే కాకుండా నాందేడ్ లో చదువుకున్న ఉన్నత విద్యావంతులైన యువకుల కోసం జాబ్ మేళాలు నిర్వహిస్తామని, వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల కంపెనీలను నాందేడ్ కు తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. ఇవన్నీ సాధ్యం కావాలంటే ఒకే ఒక్క అవకాశం ఎంఐఎం పార్టీకి ఇవ్వాలని ఈనెల 20,వ తేదీన భారీ ఎత్తున పతంగి గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. నాందేడ్ లోని పీడిత తాడిత వర్గాలు ఎస్సీ, బీసీ మైనార్టీ వర్గాలపై ఎక్కడ అన్యాయం జరిగినప్పటికీ అక్కడ గొంతెత్తి నినదించి పీడిత వర్గాలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేయటం కేవలం ఎంఐఎం పార్టీకే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్లు అసిస్ ఖాన్ పఠాన్, షాహిన్ ఖాసిం, మహమ్మద్ యూసుఫ్, సమద్ వార్సి, జుబేర్ చావుశ్, యూనస్,హరూన్ ఫర్హాన్, ఇబ్రహీం, కమాల్, షబ్బీర్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం అత్యవసర సేవలు మాత్రమే


**● సాధారణ ఓపి ఉండదన్న ప్రిన్సిపాల్**

**● మెనూ చార్ట్ను మార్చే తీరిక లేదు**

**● పిల్లల వార్డులో కానరాని రక్షణ చర్యలు**




**నర్సంపేట, నవంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట శివారు లో నూతనంగా ఏర్పాటు నిర్మించిన జిల్లా ఆసుపత్రి లో ఆదివారం నాడు సాధారణ ఓపి సేవలకు మంగళం పాడారు.వాస్తవానికి సెలవు దినాల్లో నిర్ధిష్ట సమయం వరకు ఒపి సేవలు అందించాల్సిన అవసరం ఉన్న ఒపి విభాగానికి తాళాలు వేశారు.ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ ని వివరణ కోరగా ఆదివారం అత్యవసర సేవలు మాత్రమే ఉంటాయని,సాధారణ ఒపి కేవలం పండగ రోజుల్లో ఉంటాయని తెలిపారు. మెను చార్టు పై పట్టింపు లేదు పట్టణ కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రి లో రోగులకు అందించే ఆహార పదార్థాల వివరాలు తెలిపే మెను ఛార్టు పై జిల్లా ఆసుపత్రి పెద్దలకు పట్టింపు లేదు నాలుగు రోజుల క్రితం అందించిన ఆహార పదార్థాల వివరాలను పొందు పరిచారు. వాస్తవానికి ఏ రోజుకు ఆ రోజు మెను చార్ట్ మార్చాల్సి ఉన్న పట్టించుకునే వారు లేకపోవడం మూలంగా ఈ దుస్థితి దాపురించింది.ఆహారమైన మార్చి పెడుతున్నారా లేక మెను చార్ట్నే పాటిస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది.**పిల్లల వార్డుపై పట్టింపు లేదు...** జిల్లా ఆసుపత్రి లో ఉన్న పిల్లల వార్డు పై పట్టింపు లేదు అనడానికి బెడ్ పై పిల్లలు ఫోన్ లు ఆడుతున్న ఆటలు,చూస్తున్న వీడియోలు నిదర్శనం.పిల్లలకు ఫోన్ లు దూరంగా ఉంచాలని చెప్పే వైద్యులే,వారి ముందే సెలైన్ పెట్టుకుని ఫోన్ లో ఆడుతున్న పరిస్థితి.



# మిడ్ మానేర్ నిర్వాసితులకు నెరవేరిన కల

- దశాబ్ది కాలంగా ఎదురు చూస్తున్న మిడ్ మానేరు భూ నిర్వాసితులకు తీపి కబురు..
- ఇళ్ళు, పరిహారం మంజూరు కోసం గతం లో పోరాటం చేసిన ఉద్యమనేత పొన్నం ప్రభాకర్..
- నేడు మంత్రి హోదాలో కల సాకారానికి కృషి
- గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాం నుండి పునరావాసం కింద ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ ఎదురుచూస్తున్న నిర్వాసితులకు కాంగ్రెస్ సర్కారు తీపి కబురు
- మిడ్ మానేరు నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వుల జారీ
- ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ గారి నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మిడ్ మానేరు నిర్వాసితులకు ఇండ్లను మంజూరు చేయాలని కోరిన కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్యేలు
- ముంపు గ్రామాల పక్షాన ముఖ్యమంత్రికి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఎమ్మెల్యే లు,నేతలు





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్,17(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లోని రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలం మన్వాడ గ్రామంలో మానేరు నదిపై 2,00,000 హెక్టార్లకు సాగు నీటిని అందించడం కోసం మిడ్ మానేరు ప్రాజెక్టు కు 2005 కాంగ్రెస్ ప్రభుత్వ శంకుస్థాపన చేసింది.. నాటి ప్రభుత్వం సహాయంతో ప్రాజెక్టు పూర్తయినప్పటికీ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నివాసాలు కోల్పోయిన 10683 కుటుంబాలకు గతంలో 5987 ఇండ్లు మంజూరు అయ్యాయి.. మిగతా నిర్వాసితుల పక్షాన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గారు గత దశాబ్ద కాలంగా రాజీలేని పోరాటం చేస్తున్నారు.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ప్రత్యేకంగా కలిసి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ వేములవాడ పర్యటనలో భాగంగా వేములవాడ రాజన్న సాక్షిగా మిడ్ మానేరు భూ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తామని ఐదు లక్షల రూపాయలు ప్రతి నిర్వాసితుల కుటుంబాలకు అందజేస్తామని చెప్పి మోసం చేసిన విషయాన్ని రేవంత్ రెడ్డి గారికి గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో నిర్వాసితులకు న్యాయం చేయాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరడంతో సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం నేడు మిడ్ మానేర్ నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. నిర్వాసితులకు న్యాయం చేస్తూ తెలంగాణ రాష్ట్ర సర్కార్ జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్య మంత్రికి మిడ్ మానేర్ నిర్వాసితుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు





**రామడుగు నవంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన బొమ్మ భాగ్యలక్ష్మి నాగరాజు కుమార్తె మానస హరీష్ గుడెపు సరిత – వెంకటేష్ కుమార్తె అఖిల – సందీప్ రెడ్డి వివాహ వేడుక కార్యక్రమలలో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు . వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి లు నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శ

**-బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**- డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట నవంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** చెన్నారావుపేట మండలంలో లింగాపురం గ్రామానికి చెందిన మినుములు రాజు తల్లి మినుములు రామక్క ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలిసి లింగాపురం గ్రామానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి ,ఆలాగే వారితో పాటు చెన్నరావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, చెన్నారావుపేట మండల నాయకులు బక్కతట్ల రవీందర్, మండల నాయకులు, గ్రామ యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నా భర్త తప్పు చేయలేదు

- తప్పు చేసినట్లు రుజువైతే శిక్షించండి
- చేయని తప్పులకు బలి చేయకండి...



**బయ్యారం,నవంబర్,17(పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలో కుక్కమూడి సురేష్ ఈ నెల 14 న, గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ సంఘటనలో మృతుని కి కారణంగా చూపుతూ పల్లెపొంగు ఉపేందర్ ను బాదితుడిగా చేయడంపై పల్లెపొంగు ఉపేందర్ బార్య సుజాత బయ్యారం మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ , చేయని తప్పుకు నా భర్తను బలి పశువును చేశారని ఆరోపించారు.మృతుడికి, నాభర్తకు ఆర్థిక లావాదేవీల్లో అతని వద్ద డబ్బులు తీసుకొని ,కొన్ని అనివార్య కారణాలతో డబ్బులు ఇవ్వడంలో జాప్యం జరిగిన మాట వాస్థవమని, రెండు నెలల క్రితం అతని వద్ద తీసుకున్న 60 వేలు తిరిగి ఇచ్చామని,డబ్బుల విషయంలో మృతునికి,వారి కుటుంబ సభ్యులకు ఫోన్ బెదిరింపులు చేయలేదని అన్నారు.ఒక వేళ రెండు నెలల కాలం నుండి నేటి వరకు ఫోన్ లు చేసి బెదిరింపులు దిగినట్లు రుజువు చేస్థే నాభర్త పై ఎలాంటి శిక్ష వేసినా సమ్మతమేనని,అలా కాకుండా కావాలని నా భర్తను కేసులో ఇరికించారని,ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ చేసి,అసలైన దోషులను చట్టం ముందు నిలబెట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడు చని పోయే ముందు కొంత మంది మా పై కక్షతో బలవంతంగా అతనితో చెప్పించి కేసులో ఇరికించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బాదితుని బంధువులు పాల్గొన్నారు.

## బయ్యారం రైతు సహకార సంఘు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం





**బయ్యారం,నవంబర్17(పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన పని చేస్తుందని,రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ను ప్రకటించిన విషయం ప్రస్థావిస్తూ రైతులు ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకొని రైతు లాభ పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య అధికారులను కోరారు. మండలంలో రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎప్పటికి మరువబోమని, రెండు లక్షల రుణమాఫీ చేశామని,సన్న వరి ధాన్యనికి క్వింటకు 500 రూపాయలు బోనస్ అంద చేస్థామని హామి ఇచ్చామని. రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని,రైతులు అధైర్య పడ వద్దని,ఇందిరమ్మ రాజ్యంలో అందరికి ఫలాలు ఇవ్వడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్థున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధూకర్ రెడ్డి ,ఎంపిడిఓ విజయలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి రాంజీ ,ఇల్లందు మార్కెట్ వైస్ చైర్మన్ బీజ్జా వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ లు తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల శ్రీనివాస్, నాగమణి,సీతారాంరెడ్డి, వెంకటపతి,నాగేశ్వరావు, సూరం సుధాకర్ రెడ్డి,కిషన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ మానేరు నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇళ్లు

**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):**మిడ్ మానేరు నిర్వాసితులకు 4,696 ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్మాణంతో 12గ్రామాలకు చెందిన నిర్వాసితులు 10,683మందికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ఇండ్లను మంజూరీ చేయాల్సి ఉంది. గతంలో 5,987మందికి ఇండ్లను నిర్మింపచేయగా, మిగిలిన 4,696మందికి తాజాగా ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ కింద స్టేట్ రిజర్వ్ కోటాలో నిర్వాసితులకు ఇళ్ల నిర్మాణం కోసం రూ.5లక్షల చొప్పున మంజూరు చేసింది. వెంటనే ఇళ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ హౌసింగ్ కార్పోరేషన్ ఎండీకి, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను ఆదేశిస్తూ ఆర్అండ్ బీ సెక్రటరీ జ్యోతి బుద్ధప్రకాశ్ ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశాలతో నిర్వాసితులు గత ప్రభుత్వ హయాం నుండి పునరావాసం కింద ఇళ్లను మంజూరు చేయాలని పడుతున్న ఎదురుచూపులు ఫలించినట్లయ్యింది.



## మామునూరు ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం రూ. 205 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ

- సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ వాసుల చిరకాల స్వప్నం త్వరలో నెరవేరనుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు కు మరో కీలక ముందడుగు పడిందని తెలిపారు. ఎయిర్ పోర్ట్ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం 205 కోట్లను విడుదల చేస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ జీవో జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను వేగంగా సిద్ధం చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఆర్ అండ్ బీ శాఖ లేఖ కూడా రాసిందని వెల్లడించారు. మామునూర్ విమానాశ్రయ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల పరిధి ఒప్పందాన్ని జీఎమ్మార్ సంస్థ విరమించుకుందని, ఇప్పటికే ఎయిర్ పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమి ఉందని, కొత్తగా సేకరించే 253 ఎకరాల భూమిని రన్ వే విస్తరణకు, నెవిగేషనల్ ఇన్‌స్ట్రూమెంట్ ఇన్‌స్టాలేషన్ విభాగాల కోసం నిర్మాణాలకు, ఏటీసీ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్), టెర్మినల్ బిల్డింగ్ కోసం వినియోగించినట్లు ఎంపీ తెలిపారు. వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని వరంగల్ ఎంపీ అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో రాజధాని వరంగల్ నగర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు. అదుకు 2050 వరంగల్ మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. నగరం చుట్టూ రీజనల్, ఔటరు, ఇన్నర్, కనెక్టెడ్ రోడ్ల నిర్మాణం జరుగుతుందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో పాటు చెరువులు, నాలాల పునరుద్ధరణ వేగవంతం జరుగుతుందని అన్నారు. దీంతో వరంగల్ నగరంతో పాటుగా.. చుట్టూ ఉన్న 19 మండలాలు, 181 గ్రామాలకు మహర్దశ పట్టనుందని తెలియజేసారు. ఈ సందర్భంగా మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంపీ డా. కడియం కావ్య జిల్లా ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరాటే, కుంగ్ ఫూ పోటీల బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాల సముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డిసెంబర్ 1వ తేదీన హనుమకొండ రాయపూరలోని జక్రియ ఫంక్షన్ హాల్‌లో BMR కరాటే డూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీల బ్రోచర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ జాతీయ స్థాయి కరాటే కుంగు–ఫూ పోటలకు గాను 5 రాష్ట్రల నుండి 800 విద్యార్థి ని విద్యార్థులు పాల్గోనడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు.ఈ ఆవిష్కరణలో టిపిసిసి కన్వినర్ బి. శ్రీనివాస్, 10వ డివిజన్ కార్పోరేటర్ తోట వెంకన్న , 10వ డివిజన్ ప్రెసిడెంట్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పల్లం రమేష్, బి. యమ్. ఆర్. కరాటే డూ మార్షల్ ఆర్ట్స్ అకాడమి, తెలంగాణ ఫౌండర్ , డైరెక్టర్ బండారి సంతోష్, కోచ్ లు బండారి నరేష్, సుప్రియ, పి.దినేష్ ఏ. గణేష్, సిహెచ్. కరునా కర్,కె.వెంకటేష్, రనదీప్, రాజు, సాయివర్ధన్, జి. వైష్ణవి,అనుశ్రీ, యం.డి. ఆసియా లు పాల్గోన్నారు.

# స్నేహితుని కుమార్తె వివాహానికి హాజరైన పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కంటెస్టెంట్ ఎమ్మెల్సీ రావుల కార్ వెంకటేష్

● ఖమ్మం,నల్గొండ,వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆర్కే వెంకటేష్‌కు భారీగా మద్దతు తెలిపిన అభిమానులు..



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మడికొండ సత్యసాయి గార్డెన్ లో ఆదివారం పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి రావుల కార్ వెంకటేష్ చిన్ననాటి స్నేహితుడు పోతిరెడ్డి రవీందర్ (తహసిల్దార్– లింగాల గణపురం–జనగాం) కుమార్తె అక్షిత వివాహానికి కుటుంబంతో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు పిల్లాపాపలతో, సుఖశాంతులతో, అష్ట ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించారు. ఇదే సందర్భంలో వివిధ జిల్లాల నుండి హాజరైన ఉద్యోగులు, ఉపాధ్యాయులు చిన్ననాటి హుజురాబాద్ స్నేహితులు ఆర్కే వెంకటేష్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వానికి బలపరిచారు.



ప్రచారంలో పాల్గొని భారీ విజయం ఆర్కే వెంకటేష్ కు కట్టబెడదామని, ఈ సందర్భంలో విద్యావేత్తలు వివిధ ఉపాధ్యాయ సంఘం నేతలు ,అభిమానులు, ప్రభుత్వ ప్రైవేటు,ఇంటర్ కాలేజ్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్లు, లెక్చరర్లు,యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్లు, హిందీ పండిట్లు, తెలుగు పండిట్లు, పీఈటీలు, మోడల్ స్కూల్, కేజీవీబీ, ఇతర గురుకుల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఇట్టి వివాహ వేడుకల్లో జనగాం జిల్లా కలెక్టర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, హనుమకొండ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, చిన్ననాటి స్నేహితులు హుజురాబాద్ బిజెపి టౌన్ ప్రెసిడెంట్ గంగిశెట్టి రాజు, గంగిశెట్టి రఘు,గోలి సురేష్ లాల్, అక్కినపల్లి అనిల్,రాజలింగారెడ్డి, వేణుమాధవ్,వెంకటరమణ సమ్మిరెడ్డి, సత్య నారాయణ, రమణారెడ్డి, నరహరి తిరుపతి రెడ్డి, పసుల రమేష్ ,రాం భాస్కర్ రాజు,సమ్మిరెడ్డి, బొమ్మ కంటి మురళి, సృజన్ ,గోపి,భూపతి శ్రీనివాస్,సరిత,మాధవి,సుమలత జయ తదితరులు వధూవరులు ఇద్దరికీ అక్షింతలు వేసి ఆశీర్వదించారు.





ఆర్కే వెంకటేష్‌ను ప్రత్యేకంగా అభినందించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

విద్యారంగంలో సేవలందిస్తూనే.. మరోవైపు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాలుపంచుకుంటూ, అందరిలో ఒకడిగా నిలిచి, మావాడు వెంకటేష్ అనే విధంగా పలువురు అభినందనలు అందుకుంటున్న ఈ శుభ తరుణంలో.. ఎమ్మెల్సీ వెంకటేష్ అంటూ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# విగ్రహ ప్రారంభాలపై కాదు ప్రజా అభివృద్ధిపై దృష్టి సాధించాలి

● బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రం లో బీజేపీ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులు ఒక అడుగు ముందుకు వేస్తే పది అడుగులు వెనుకకు వెళ్తున్నాయంటూ ఎద్దేవా చేశారు. మండలంలో జరిగే చిన్న చిన్న కార్యక్రమాలకు ప్రతీసారి వారం రోజులు హడావుడి చేస్తూ అభివృద్ధి విషయంలో మాత్రం ఆ హడావుడి పనులు విస్మరించడం పరిపాటిగా మారిందన్నారు. మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు, 50 పడకల ఆసుపత్రి నిర్మాణం హామీలను గాలికి వదిలివేసి విగ్రహ శంకుస్థాపనలు, ప్రారంభలపై ఆసక్తి చూపించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. పేదలకు ఇండ్ల పంపిణీ, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, మహిళలకు 2500, నూతన పింఛన్ల నమోదు, కల్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా డిక్లరేషన్లు, గ్యారంటీల పేరుతో గారడీ చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి 11 నెలలు గడుస్తున్నా మండలంలో అభివృద్ధి పనులకు మోక్షం లేదని,ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టు ఎలాంటి కదలిక లేకుండా ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ అంటేనే పైరవీలు, సొంత ఎజెండా, నాయకుల వ్యక్తిగత అభివృద్ధి అని కాకుండా ప్రజల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించాలని లేదా మండల ప్రజలు కాంగ్రెస్ నాయకులను అభివృద్ధి, హామీల అమలు పట్ల నిలదీసే సమయం త్వరలోనే రానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాష్ట్ర మ్యాకాల మల్లేశం, వజ్జేపల్లి శ్రీకాంత్, చిమ్మన గుట్టు శ్రీనివాస్, గురుముట్ల ప్రశాంత్, ఈదుల మల్ రెడ్డి, దాసరి ప్రకాష్, సొల్లు రాకేష్, ఓరగంటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్ రాఖి 2.0 ట్రైలర్ లాంచ్ చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో హీరో విశ్వక్ సెన్ నటించిన మెకానిక్ రాఖి 2.0 ట్రైలర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. హైదరాబాద్ తర్వాత చారిత్రక నగరమైన వరంగల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరం మూవీ హబ్ గా మారబోతుందని తెలిపారు. సినిమా షూటింగ్ లకు అనువైన ప్రదేశంగా ఉండబోతుందని పేర్కొన్నారు. హీరో విశ్వక్‌సేన్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల సహాయార్థం 10లక్షలు విరాళంగా ప్రకటించి తన మంచి మనసు చాటుకున్నారని కొనియాడారు. మెకానిక్ రాఖి 2.0 మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మెకానిక్ రాకీ హీరో విశ్వక్ సెన్, హీరోయిన్స్ మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్, దర్శకుడు రవితేజ ముళ్లపూడి, రామ్ తాళ్లూరి మరియు చిత్ర యూనిట్ ను ఎంపీ అభినందించారు.

# మాలల సింహగర్జన కరపత్రం ఆవిష్కరణ

● డిసెంబర్ 1న హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ.. ● మాల ప్రతినిధుల వెల్లడి...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్ 1న హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్ లో మాలల సింహ గర్జన పేరుతో భారీ బహిరంగ సభ జరుగుతుందని మాలల ఐక్యత అభివృద్ధి కమిటీ సలహాదారులు కొరివి వేణుగోపాల్,కన్వీనర్ ఈసారి జనార్ధన్, కో కన్వీనర్ లు హర్ష మల్లేశం, గంట శ్రీనివాస్, సరిళ్ళ ప్రసాద్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర కో చైర్మన్ నల్లాల కనకరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ప్రెస్ భవన్ లో మాలల సింహ గర్జన కరపత్రమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి అన్నారు. మాలలపై చేస్తున్న విషప్రచారాన్ని తిట్టుకొట్టాలన్నారు. డిసెంబర్ 1 హైదరాబాదుకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా మాలలంతా ఐక్యమై వేల సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడంలో మాలలంతా ముందుండి పోరాటం చేయాలన్నారు. ఈ మీడియా సమావేశంలో సలహాదారులు మేడి రాజ వీరు, నక్క రాజయ్య, కుక్కల లక్ష్మి రాజం, రాష్ట్ర సీనియర్ మాల సంఘాల నాయకులు మొగురం రమేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కాడే శంకర్, కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు వెన్నం రాజ మల్లయ్య, కార్పొరేటర్ చంద్రమౌళి, ఎస్సీ వర్గీకరణ పోరాట కమిటీ ఉమ్మడి జిల్లా కరీంనగర్ కన్వీనర్ దాసరి దశరథం, నాయకులు తళ్ల వెంకటేష్, రోడ్డ శ్రీనివాస్, మద్దాల రాజేందర్, ఉన్నంటి వెంకటస్వామి, ఎల్ దాసరి లింగయ్య, సిగిరి రవీందర్, గంటల రేణుక, మేకల రజిని, శీలం పుష్పలత, జక్కుల లలిత, గంటల మహేందర్, కాడే రఘుపతి తదితరులు పాల్గొన్నారు

# కారు యాక్సిడెంట్ చేసి పరారైన నిందితులు

● నిందితులను పట్టుకున్న పెద్దపల్లి పోలీసులు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: ఈ నెల 12 తేదీన ఉదయం 4.30 గంటలకు రంగంపల్లి ఆర్ఆర్. ఫంక్షన్ హాల్ నందు కూలి పని ముగించుకుని నడుచుకుంటూ ఉదయ నగర్ లోని తమ ఇంటికి వెళుతున్న కుక్క అమృత, కుక్క భాగ్య, కుక్క పద్మ, కుక్క కాంతమ్మ అను నలుగురు మహిళలను పెద్దపల్లి ఆదర్శనగర్ సమీపంలో వెనుక నుండి గుర్తుతెలియని కారు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ఢీకొట్టి పారిపోగా కుక్క అమృత, కుక్క భాగ్య లకు తీవ్ర రక్త గాయాలు అయి అక్కడికక్కడే మరణించినారు. కుక్క పద్మ, కుక్క కాంతమ్మ లకు గాయాలు కాగా అమృత భర్త ఫిర్యాదు మేరకు పెద్దపెల్లి ఎస్ఐ.లక్ష్మణరావు కేసు నమోదు చేసి, పెద్దపెల్లి ఏసిపి జీ.కృష్ణ ఆదేశానుసారం క్రైమ్ వెహికల్ గురించి మూడు బృందాలను ఏర్పాటుచేసి దర్యాప్తు చేయనైనది. ఆ తదుపరి విచారణలో భాగంగా కేసును పెద్దపల్లి సిఐ.ప్రవీణ్ కుమార్ దర్యాప్తు చేపట్టి నమ్మదగిన సమాచారం మేరకు నిందితులు ఆక్సిడెంట్ చేసిన షిఫ్ట్ డిజైర్ కారును అప్పన్నపేట గ్రామంలో దాచి సాక్షాధారాలను మార్చే ఉద్దేశంతో కారును బాగు చేసుకోవడానికి అక్కడినుండి తీసుకు వెళుతున్నారని తెలిసి ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు అప్పన పేట శివారులో నిందితులైన పోతారం గ్రామానికి చెందిన డ్రైవర్ A1. చల్ల పవన్ కళ్యాణ్ తండ్రి రాజేందర్ , 21 సంవత్సరాలు, ఒడ్డేర, కారు ఓనర్ A2. చల్ల శ్రీనివాస్,తండ్రి సమ్మయ్య, 26 సంవత్సరాలు, ఒడ్డేర లను, షిఫ్ట్ డిజైర్ కారు యుక్తంగా పట్టుకున్నారు. కేసును ఛేదించిన సిఐ. ప్రవీణ్ కుమార్,ఎస్ఐ.లక్ష్మణ్ రావు, సిబ్బందిని పెద్దపల్లి ఏసిపి,జి. కృష్ణ అభినందించడం జరిగింది.

# సీఎం మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు మాత్రం గడప దాటడం లేదు.. రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు



**హైదరాబాద్, నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు, ఆత్మహత్యలతో మరణ మృదంగం మోగుతున్నదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. గురుకులాల్లో విద్యార్థులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నా.. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు, గడిచిన 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు.ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ చేతలు మాత్రం గడప దాటడం లేదని హరీశ్‌రావు విమర్శించారు. గురుకులాల భోజనంలో నాణ్యత లేకుంటే జైలుకే అని బాలల దినోత్సవం నాడు సీఎం ప్రగల్భాలు పలకడం తప్ప.. ఎలాంటి కార్యచరణకు దిక్కులేదని అన్నారు. సంగారెడ్డి జిల్లా బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నిన్న మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం కలచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్తు కలిగిన విద్యార్థులు అర్థాంతరంగా ప్రాణాలు కోల్పోతుంటే, వారిని కాపాడాల్సిన ప్రభుత్వం చోద్యం చూడటం శోచనీయమని పేర్కొన్నారు. ఈ చావులు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.వాంకిడిలో గురుకులంలో పాఠాలు వినాల్సిన విద్యార్థిని గత 17 రోజులుగా నిమ్స్‌లో వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతున్నదని హరీశ్‌రావు అన్నారు. దీనికి కారణం ఎవరని ప్రశ్నించారు. ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రుల కలను సాకారం చేయాలనుకున్న బాసరలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని బలవన్మరణానికి కారణం ఎవరని నిలదీశారు. సంగారెడ్డి బీసీ గురుకులంలో ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారి ఆత్మహత్యకు కారణం ఎవరని అడిగారు. ఇలా చెప్పుకుంటూ పోతే, గురుకులాలలో గత 11 నెలల్లో సగటున నెలకు ముగ్గురు ప్రాణాలు కూలిపోతున్నారని.. ఈ మరణాలకు కారణం ఎవరని ప్రశ్నించారు.ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ లోనూ ఇదే దుస్థితి కొనసాగడం దురదృష్టకరమని హరీశ్‌రావు మండిపడ్డారు. ఘనత వహించిన కాంగ్రెస్ పాలనలో ముగ్గురు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని.. ఈ మరణాలకు కారణం ఎవరని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిన గురుకులాలు.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోజురోజుకి దిగజారిపోతుండటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుకులాలు నరకకూపాలుగా మారాయని అన్నారు. విద్యా శాఖతో పాటు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ, మైనార్టీ శాఖలు నిర్వహణలో ముఖ్యమంత్రి నిర్లక్ష్యం, అభం శుభం తెలియని విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు.స్వయంగా ముఖ్యమంత్రి నిర్వహించే శాఖల పరిస్థితే ఇలా ఉంటే.. ఇక మిగతా శాఖల పనితీరు గురించి చెప్పాల్సిన పనిలేదని హరీశ్‌రావు అన్నారు. ఇంకెంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవాలి ముఖ్యమంత్రి గారూ అని నిలదీశారు. ఇంకెప్పుడు మీ కార్యచరణ మొదలుపెట్టి విద్యార్థులను కాపాడుతారని ప్రశ్నించారు. ఈ చావులకు ప్రభుత్వం బాధ్యత వహించి, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఢిల్లీకి చేరిన లగచర్ల బాధితులు.. రేపు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

**హైదరాబాద్, నవంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):**లగచర్ల ఫార్మా బాధితులు తమ న్యాయ పోరాటాన్ని ఉధృతం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అరాచక కాండపై ఇప్పటికే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు.. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వారు ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి ఆదివారం ఉదయం వారు ఢిల్లీ వెళ్లారు. సోమవారం నాడు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలవనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్, పోలీసులపై ఫిర్యాదు చేయనున్నారు.కొడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పెద్ద అన్నదమ్ముల అరాచకాలను, ఆ రోజు పోలీసులు, వారితోపాటు వచ్చిన కొందరు 'ప్రైవేట్ సైన్యం' వికృతంగా ప్రవర్తించిన తీరును కండ్లకు కట్టినట్టు శనివారం నాడు లగచర్ల బాధితులు హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ముందు వివరించారు. పక్కమీద పడుకున్న వారిని అలాగే పెడరెక్కలు విరిచిపట్టి, కొట్టుకుంటూ వ్యాన్లలో పడేసిన దౌర్జన్యకాండను మీడియా ఎదుట బాధితులు కన్నీటిపర్యంతమవుతూ వివరించారు.

